# ప్రభాత సూర్యుడు

తెలుగు దినపత్రిక

RANGAREDDY, EDITION : 01, VOLUME :141 EDITOR:CHERUKU UPENDAR, DATE : THURSDAY 05 OCTOBER 2023 PAGES:4, RATE: Rs.5/-

రంగారెడ్డి సంపుటి : 01 సంచిక : 141 ఎడిటర్ : చెరుకు ఉపేందర్ తేదీ : గురువారం 5 అక్టోబర్ 2023 పేజీలు : 4 వెల : 5/-


## ఈడీకి మొట్టికాయలేసిన సుప్రీంకోర్టు



న్యూఢిల్లీ - ప్రభాత సూర్యుడు

అరెస్టులపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడి)కి సుప్రీంకోర్టు బుధవారం మొట్టికాయలేసింది. కేసుల దర్యాప్తు సమయంలో ఈడి కక్షసాధింపు చర్యలకు పాల్పడ కూడదని, చట్ట ప్రకారం వ్యవహ రించాలని హెచ్చరించింది. మనీలాం డరింగ్ కేసులో గురుగ్రామ్ కంపెనీకి చెందిన రియల్టి గ్రూప్ ఎం3ఎం డైరెక్టర్లు బసంత్ బన్సాల్, పంకజ్ బన్సాల్‌ల అరెస్ట్‌లను మంగళవారం కొట్టివేస్తూ..

మిగతా 2లో...

## వన్డే ప్రపంచకప్ సంగ్రామం షురూ..!

### ఇంగ్లండ్ ఐ న్యూజిలాండ్ మ్యాచ్‌లో ప్రారంభం

అహ్మదాబాద్ - ప్రభాత సూర్యుడు

ఐసిసి వన్డే ప్రపంచకప్ సంగ్రామం రేపటినుంచి ప్రారంభం కానుంది. టోర్నీ ప్రారంభానికి ముందు జరిపే వేడుకలను ఈసారి నిర్వహించడం లేదని భారత క్రికెట్ కంట్రోల్‌బోర్డు(బిసిసిఐ) వెల్లడించింది. దీంతో గత వన్డే ప్రపంచకప్ ఫైనలిస్ట్ జట్లయిన ఇంగ్లండ్-న్యూజిలాండ్ జట్ల మధ్య అహ్మదాబాద్‌లో జరిగే తొలి మ్యాచ్‌తో మెగా టోర్నీ ఆరంభం కానుంది. ఇక బుధవారం రాత్రి సంప్రదాయబద్ధంగా కెప్టెన్స్ డే ఈవెంట్‌ను నిర్వహించారు. అహ్మదాబాద్‌లోని గుజరాత్ క్రికెట్ అసోషియేషన్ క్లబ్ హౌస్‌కు చెందిన బాంక్వెట్ హాల్‌లో ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో



## సిక్కింలో ఆకస్మిక వరదలు

### 23 మంది సైనికులతో సహా 49 మంది గల్లంతు

# 8 మంది మృతి

గ్యాంగ్‌టక్- ప్రభాత సూర్యుడు


ఉత్తర సిక్కింలో మేఘ విస్ఫోటనంతో వర్షాలు కుండపోతగా కురియడంతో తీస్తా నదికి ఆకస్మిక వరదలచ్చి ఎనిమిది మంది చనిపోయారు. 23 మంది సైనికులతో సహా 49 మంది గల్లంత య్యారు. ముగ్గురు ఉత్తర బెంగాల్‌లో చనిపోగా, గొలిటార్, సింగ్టామ్ ప్రాంతంలో అయిదు మృత దేహాలు స్వాధీనం చేసుకున్నట్లు గాంగ్టక్ సబ్ డివిజనల్ మెజిస్ట్రేట్ మహేంద్ర ఛెత్రి తెలిపారు. మృతుల సంఖ్య ఇంకా పెరిగే అవకాశమున్నట్లు అధికారులు

మిగతా 2లో...



### బాబు పిటిషన్ల విచారణ

## రేపటికి వాయిదా



అమరావతి - ప్రభాత సూర్యుడు

స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో రిమాండ్‌లో వున్న తెలుగుదేశం అధినేత నారా చంద్రబాబునాయుడును కస్టడీకి ఇవ్వాలన్న సిఐడి పిటీషన్, చంద్రబాబునాయుడి బెయిల్ పిటిషన్‌పై విచారణను ఎసిబి కోర్టు గురువారానికి వాయిదా వేసింది. బుదవారం విజయవాడలోని ఎసిబి కోర్టులో చంద్రబాబునాయుడి తరుపున సుప్రీం కోర్టు న్యాయవాది ప్రమోద్‌కుమార్ దూబే, సిఐడి తరుపున ఎఎజి పొన్నవోలు సుదాకర్‌రెడ్డి వాదనలను వినిపించారు. ఇరువర్గాల వాదనలను విన్న ఎసిబి కోర్టు గురువారం ఉదయం 11.15 గంటలకు మిగిలిన వాదనలను వింటామని ప్రకటించింది. అంతకుముందు చంద్రబాబునాయుడుకు బెయిల్ ఇవ్వొద్దని, కస్టడీకి అనుమతించాలంటూ ప్రభుత్వం తరఫున ఎఎజి పొన్నవోలు సుధాకర్ రెడ్డి వాదించారు. ఈ కేసులో చంద్రబాబునాయుడుకు 17ఎ వర్తించదని అన్నారు. చంద్రబాబునాయుడి పిఎ పెండ్యాల శ్రీనివాస్, మనోజ్ వాసుదేవ్ విదేశాలకు పరారయ్యారని పొన్నవోలు సుధాకర్‌రెడ్డి తెలిపారు. వాళ్లిద్దరూ ఐటి దర్యాప్తులో ఉన్నవాళ్లేనా కోర్టు సిఐడి న్యాయవాదిని ప్రశ్నించింది. స్కిల్ కేసులో చంద్రబాబునాయుడితో ఆర్థిక లావాదేవీలు జరపటంతోనే వాళ్లిద్దరూ విదేశాలకు వెళ్లారని పొన్నవోలు సుదాకర్‌రెడ్డి తెలిపారు. ఈ కేసులో వాంగ్మూలం ఇచ్చిన ఆర్థిక కార్యదర్శి పివి రమేష్ మాట మార్చారని మీడియాలో వేరే విధంగా చెబుతున్నారని కోర్టు దృష్టికి తెచ్చారు. ఈ దశలో చెప్పిందే చెబుతున్నారని ఎఎజి పొన్నవోలు సుధాకర్‌రెడ్డి పై న్యాయమూర్తి కొంత అసహనం వ్యక్తం చేశారు. నిధుల దుర్వినియోగం ఎలా జరిగిందో చెప్పాలని ప్రశ్నించింది. . స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో చంద్రబాబునాయుడి వైపు ఎలాంటి

మిగతా 2లో...

## నేను సీఎం కావాలంటే

# మోడీ ఎన్‌ఓసీ అక్కర్లేదు

- మేం ఎవరికీ బీ టీం కాదు
- కాంగ్రెస్ సచ్చిన పాముతో సమానం
- నిర్మల్ సభలో మంత్రి కేటీఆర్



దిలావర్‌పూర్ - ప్రభాత సూర్యుడు

తెలంగాణకు నేను ముఖ్యమంత్రి కావాలంటే ప్రధాని మోడీ ఎన్‌ఓసీ(నిరభ్యంతర పత్రం) ఇవ్వాల్సిన అవసరం లేదని పురపాలక, ఐటీ శాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు అన్నారు. నిజామాబాద్ సభలో ప్రధాని చేసిన వ్యాఖ్యలపై ఆయన స్పందించారు. మేము ఢిల్లీకి గులాం కొట్టబోమని.. ఎవరికీ బీ టీం కాదని స్పష్టం చేశారు. గాలి మోటరు మీద వచ్చిన మోడీ గాలి మాటలు మాట్లాడి వెళ్లారని ఎద్దేవా చేశారు. బుధవారం నిర్మల్ జిల్లా పర్యటనకు వచ్చిన కేటీఆర్ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డితో కలిసి రూ.1157కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు నిర్వహిం చారు. అనంతరం బహిరంగ సభలో మంత్రి కేటీఆర్ ప్రసంగించారు. 2014లో గ్యాస్ సిలిండర్ రూ.400 ఉండగా మోడీ ప్రధాని అయ్యాక ఏకంగా రూ.1450కి చేరిందని తెలిపారు. అప్పట్లో సిలిండర్ ధర పెరిగితే అప్పటి ప్రధాని మన్మోహన్‌ను మోడీ తీవ్రంగా విమర్శించారని, మరి ఈ రోజు బీజేపీని ఏమని తిట్టాలని ప్రశ్నించారు. రైతుబంధు, రైతుబీమా, కేసీఆర్ కిట్, కల్యాణలక్ష్మీ, నిర్మల్ జిల్లా సాకారం, మెడికల్ కళాశాల, తదితర పథకాలు అందించిన కేసీఆర్‌ను బండి సంజరు దెయ్యంతో పోల్చడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. అధికారంలోకి రాగానే ఒక్కొక్కరి ఖాతాల్లో రూ.15లక్షల చొప్పున జమ చేస్తామని చెప్పిన మోడీ ఇంత వరకు ఒక్క రూపాయి వేయలేదని విమర్శించారు. ఆ రూ.15లక్షలు ఎక్కడ పోయాయో బీజేపీ నాయకులను నిలదీయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ సచ్చిన పాముతో సమానమని విమర్శించారు. ఆరు గ్యారంటీలతో సచ్చిన పామును లేపే ప్రయత్నం చేస్తున్నారని ఎద్దేవా చేశారు. బీజేపీ, కాంగ్రెస్ దొందు దొందేనని విమర్శించారు. ఒక్కసారి అవకాశం ఇవ్వాలని కోరుతున్న కాంగ్రెస్ 70ఏండ్ల పాలనలో ఏం చేసిందో చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, ముధోల్ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి, జడ్పీ ఛైర్‌పర్సన్ విజయలక్ష్మీ, ఎమ్మెల్సీ దండె విఠల్, నీటిపారుదలశాఖ కార్పొరేషన్ ఛైర్మెన్ వేణుగోపాలచారి, ఖానాపూర్ ఎమ్మెల్యే అభ్యర్థి జాన్సన్‌నాయక్, బోథ్ ఎమ్మెల్యే అభ్యర్థి అనిల్‌జాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## దసరాకు

# బీఆర్ఎస్ మ్యానిఫెస్టో




హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు

తెలంగాణలో ఎన్నికలకు సమయం దగ్గర పడుతోంది. దీంతో అన్ని పార్టీలు ఎన్నికల సమరానికి రెడీ అయిపోయాయి. బీఆర్ఎస్ పార్టీ ఇప్పటికే ముందు వరసలో ఉంది. దసరాకు పార్టీ మేనిఫెస్టోను రిలీజ్ చేస్తామని సీఎం కేసీఆర్ ఇదివరకే ప్రకటించారు.కాంగ్రెస్, బీజేపీ దిమ్మ తిరిగేలా బీఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టో ఉంటుందని తాజాగా రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు స్పష్టం చేశారు. రాష్ట్రంలోని అన్ని వర్గాలు సంతోషపడే విధంగా ముఖ్యమంత్రి కేసీఆర్ త్వరలోనే శుభవార్త చెబుతారని ఆయన తెలిపారు.అభ్యర్థుల తొలి జాబితా ప్రకటనతో రాష్ట్రంలో రాజకీయ సంచలనాన్ని క్రియేట్ చేసిన బీఆర్ఎస్.. కాంగ్రెస్, బీజేపీ దిమ్మ తిరిగేలా బీఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టో తీసుకొచ్చేలా ప్లాన్ చేస్తోంది. రైతులకు ఉచితంగా ఎరువులు

మిగతా 2లో...

## ఉత్కంఠ రేపుతున్న రామగుండం..




కరీంనగర్ - ప్రభాత సూర్యుడు

కార్మిక క్షేత్రంగా పేరుగాంచిన రామగుండం నియోజకవర్గంలో రాజకీయాలు రోజుకో మలుపు తిరు గుతున్నాయి. ఎన్నికలు సమీ పిస్తున్న తరుణంలో భారతీయ జనతా పార్టీకి ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో మరో షాక్ తగిలింది. రామగుండం నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే సోమారపు సత్యనారాయణ బీజేపీ పార్టీకి రాజీనామా చేసారు.ఈ సారి ఏ పార్టీకి సంబంధం లేకుండా ఇండిపెండెంట్ గా పోటీచేయడమే శ్రేయస్కరమని భావిస్తూ పార్టీకి రాజీనామా చేస్తున్నట్టు లేఖలో పేర్కొ న్నారు. రామగుండం ఎరువుల ఫ్యాక్టరీలో ఇంజనీర్ గా పనిచేసిన సోమారపు సత్యనారాయణ 1998 లో కాంగ్రెస్ పార్టీ ద్వారా రాజ కీయాల్లో అడుగుపెట్టి రామ గుండం మున్సిపాలిటీ తొలి ఛైర్మెన్‌గా ఎన్నికయ్యారు.2004 వరకు ఛైర్మెన్‌గా కొనసాగిన సత్య నారా యణ ఆ తర్వాత తెలుగుదేశం పార్టీలో చేరి మంథని నుండి అసెంబ్లీ అభ్యర్థిగా పోటీచేసారు.ఆ తదుపరి 2009 లో రామగుండం నియోజకవర్గంలో ఇండిపెండెంట్ గా పోటీచేసి ఘన విజయం సాధించి తిరిగి కాంగ్రెస్ పార్టీ లో చేరారు.తెలంగాణా రాష్ట్ర సాధనకోసం కేసీఆర్ చేసిన పోరాటానికి ఆకర్షితుడై టీఆర్ఎస్ పార్టీలో చేరిన సోమారపు 2014లో టీఆర్ఎస్ అభ్యర్థిగా ఘన విజయం సాధించారు.సోమారపు పనితీరు మెచ్చిన కేసీఆర్ 2016లో ఆర్టీసీ ఛైర్మెన్ గా నియమించారు.2018లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మరోసారి టీఆర్ఎస్ నుంచి పోటీచేసిన సత్యనారాయణకు స్వంత పార్టీ నేతలు సహకరించకపోవడంతో ఓటమి

మిగతా 2లో...



## కేసీఆర్‌కు

# అధిష్టానం మోడీనే

- సీట్ల సర్దుబాటు కూడా జరిగింది
- బీజేపీ, బీఆర్ఎస్ పొత్తు కుదిరింది
- ఎంఐఎం ఎటువైపో తేల్చుకోవాలి : రేవంత్‌రెడ్డి

హైదరాబాద్- ప్రభాత సూర్యుడు

లోక్‌సభ ఎన్నికలకు సంబంధించి బీజేపీ, బీఆర్ఎస్ పొత్తు కుదిరిందని టీపీసీసీ అధ్యక్షులు, ఎంపీ ఎనుముల రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ఈ విష యాన్ని బీఆర్ఎస్ ఎంపీ ఒకరు చెప్పారని తెలిపారు. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ, బీఆర్ఎస్ మధ్య పొత్తు కుదిరిందని, సీట్ల సర్దుబాటు కూడా జరిగిందని వ్యాఖ్యానించారు. ఎంఐఎం

మిగతా 2లో...

# దసరాకు బీఆర్ఎస్ మ్యానిఫెస్టో

(మొదటిపేజీ తరువాయి)

అందించడం, నిరుద్యోగ భృతి, ఆసరా పింఛన్ల పెంపుదల, కల్యాణలక్ష్మి, షాదీముబారక్ సొమ్ము తదితర అనేక పథకాలను రానున్న అసెంబ్లీ ఎన్నికల కోసం పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచేందుకు బీఆర్ఎస్ అధిష్టానం పరిశీలిస్తోంది. ఈసారి రైతులతో పాటు యువత, మహిళలపై దృష్టి సారించనున్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి.తెలంగాణా కాంగ్రెస్ ఇటీవల తుక్కుగూడ బహిరంగ సభలో ఆరు హామీలతో ఆకట్టుకునేందుకు ప్రయత్నించగా.. బీఆర్ఎస్ తన ఎన్నికల మేనిఫెస్టోను మరింత ఆకర్శనీయంగా తీర్చిదిద్దేందుకు కసరత్తును చేస్తోంది. విజయదశమి రోజున బీఆర్ఎస్ ఎన్నికల మేనిఫెస్టోను విడుదల చేయనున్నట్లు జాతీయ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు ప్రకటించనున్నారు.అసెంబ్లీ ఎన్నికల కోసం పార్టీ మేనిఫెస్టోలో కొత్త పథకాలు, హామీలతోపాటు ఇప్పటికే ఉన్న వాటిని మరింత ప్రయోజనాలతో కొనసాగించనున్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. గత ఎన్నికల మాదిరిగా అధికారిక మ్యానిఫెస్టో కమిటీ లేనప్పటికీ.. తమిళనాడులో డీఎంకే వంటి పార్టీలు ఇచ్చిన వాగ్దానాలను అధ్యయనం చేయడం ద్వారా మేనిఫెస్టోలో పని చేయాలని ఎస్ మధుసూధనా చారితో సహా సీనియర్ నాయకులను సీఎం కేసీఆర్ కోరినట్లు సమాచారం.రైతుబంధు తరహాలో రెండు వ్యవసాయ సీజన్లలో రైతులకు ఉచితంగా ఎరువులు (యూరియా, డీఏపీ, ఎన్‌పీకే)లను సీఎం ప్రకటించాలని భావిస్తున్నట్లు బీఆర్ఎస్ వర్గాలు తెలిపాయి. వ్యవసాయ రుణాలపై లక్ష వరకు రుణమాఫీని ఈసారి ప్రకటించనున్నారు.నిజం చెప్పాలంటే ఇప్పటికే సీఎం కేసీఆర్ ఉచిత ఎరువుల పథకం తీసుకొస్తామని బహిరంగంగా హామీ ఇచ్చారు. అదే విధంగా అన్ని రకాల ఆసరా పింఛన్‌లను కూడా 1000 పెంచాలని సీఎం యోచిస్తున్నారు. ఇటీవల, ప్రభుత్వం వికలాంగుల పెన్షన్‌ను నెలకు 3,016 నుండి 4,016 కు పెంచిందని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఒకరు తెలిపారు. 2014, 2018 ఎన్నికలకు ముందు హామీ ఇవ్వని బిఆర్ఎస్ డజన్ల కొద్దీ కొత్త పథకాలను అమలు చేస్తున్నప్పటికీ.. అమలు చేయని ప్రధాన హామీలలో నిరుద్యోగ భృతి ఒకటి. ప్రకటించాలా వద్దా అనే సందిగ్ధంలో పార్టీ ఉన్నట్లుగా తెలుస్తోంది.కర్ణాటక తరహాలో ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, పాఠశాలలు, కళాశాలలకు వెళ్లే విద్యార్థినులకు సైకిళ్లు, శా నిటరీ న్యాప్‌కిన్లు ఉచితంగా పంపిణీ చేసే ప్రతిపాదనను పార్టీ పరిశీలిస్తోంది.

## బాబు పిటిషన్ల విచారణ
# రేపటికి వాయిదా

(మొదటిపేజీ తరువాయి)

తప్పిదాలు లేవని ప్రమోద్‌కుమార్ దుబే వాదించారు. ఆర్థికశాఖ ఉన్నతాధికారి సునీత గుజరాత్ వెళ్లి అధ్యయనం చేశారు. ఆమె అధ్యయనం చేశాక సీమెన్స్ ప్రాజెక్టుకు ఎలాంటి అభ్యంతరం తెలపలేదన్నారు. ఎలాంటి అభ్యంతరం లేకుండా ప్రాజెక్టు ఆమోదం పొందిందన్న ఆధారాలు ఉన్నాయని తెలిపారు. స్కిల్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టుకు కాస్ట్ ఎవాల్యుయేషన్ కమిటీ ప్రాజెక్టు ఎక్విప్‌మెంట్ ధరను నిర్ధారించిందని, ఆ కమిటీలో చంద్రబాబునాయుడు లేరని కోర్టు దృష్టికి తెచ్చారు. ఎవాల్యుయేషన్ కమిటీలో ఉన్న భాస్కరరావు ప్రస్తుతం మధ్యంతర బెయిల్‌పై ఉన్నారన్నారు. సుప్రీంకోర్టు నవంబర్ 16 వరకు ఆయన బెయిల్‌ను పొడిగించిందని తెలిపారు. చంద్రబాబునాయుడుకు ఎలాంటి నోటీసు ఇవ్వకుండా అరెస్ట్ చేసి ఆ తర్వాత విచారణ చేపట్టారని కోర్టు దృష్టికి తెచ్చారు. ఈ వాదనల అనంతరం మధ్యాహ్ననికి వాయిదా వేశారు. భోజన విరామం అనంతరం ప్రభుత్వం తరఫున ఎఏజి పొన్నవోలు సుధాకర్ రెడ్డి వాదనలను కొనసాగించారు.స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ మొత్తం వ్యవహారం అంతా చంద్రబాబునాయుడు చుట్టూనే వుందని కోర్టు దృష్టికి తెచ్చారు. ముద్దాయిలందరికీ ఏదో ఒక స్థాయిలో ఈ కార్పొరేషన్ ద్వారా వ్యక్తిగత లబ్ధి చేకూరిందన్నారు. 2018లో అప్పటి రాష్ట్ర ప్రభుత్వం సిబిఐ హెచ్చరికల నేపథ్యంలో కంటితుడుపు విచారణకు ఆదేశించిందన్నారు. ఆ విచారణ అనంతరం కేసును బుట్ట దాఖలు చేశారని తెలిపారు. సామాజిక, ఆర్థిక నేరాల్లో బెయిల్ ఇవ్వొద్దని సుప్రీంకోర్టు తీర్పులున్నాయని చెప్పారు. ఇరువైపుల వాదనలు విన్న ఏసిబి కోర్టు విచారణను గురువారానికి వాయిదా వేసింది.

## సిక్కింలో ఆకస్మిక వరదలు
# 8 మంది మృతి

(మొదటిపేజీ తరువాయి)

పేర్కొన్నారు. మంగళవారం రాత్రి ఉత్తర సిక్కింలోని లోనాక్ సరస్సు వెంబడి ఒక్కసారిగా కురిసిన కుంభవృష్టికి లాచెన్ లోయలో తీస్తా నది ఒక్కసారిగా ఉప్పొంగింది. నీటి మట్టం ఒక్కసారిగా 25 అడుగుల మేర పెరగడంతో ఆ సమీప ప్రాంతాలను వరద ముంచెత్తింది. ఈ వరదల ధాటికి లాచెన్ లోయలోని ఆర్మీ పోస్టులు, సింగ్తమ్ ప్రాంతంలోని ఆర్మీ వాహనాలు కొట్టుకుపోయాయని,. అందులోని 23 మంది సిబ్బంది గల్లంతయ్యారని ఈస్టర్న్ కమాండ్ బుధవారం ఉందయం ప్రకటనలో వెల్లడించింది. 41 వాహనాలు నీటమునిగినట్లు తెలిపింది. గల్లంతైన సిబ్బంది కోసం గాలింపు ప్రక్రియ ముమ్మరంగా కొనసా గుతోంది. వరదలు సంభవించిన ప్రాంతంలో కమ్యూనికేషన్, ఇంటర్నెట్‌కు అంతరాయమేర్పడడంతో సహాయక చర్యలు మందకొడిగా సాగుతున్నాయి. తీస్తా నది ఉగ్రరూపం దాల్చడంతో సింగ్తమ్ ఫుట్ బ్రిడ్జ్ కుప్పకూలింది. బంగ్లాదేశ్‌లో ప్రవేశించే ముందు తీస్తా నది సిక్కిం, పశ్చిమ బెంగాల్‌లో ప్రవహిస్తుంది.

# ఈడీకి మొట్టికాయలేసిన సుప్రీంకోర్టు

(మొదటిపేజీ తరువాయి)

ఈడిపై మండిపడింది. ఈ తీర్పు బుధవారం నోట్ చేయబడింది. తమ అరెస్ట్‌లను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్‌లను పంజాబ్, హర్యానా హైకోర్టు కొట్టివేయడంతో .. వారు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. జూన్ 14న బన్సాల్‌లను విచారణకు రావాల్సిందిగా సమన్లు జారీ చేశారని, అదే రోజు ఈడి నమోదు చేసిన మరో కేసులో అరెస్ట చేశారని సుప్రీంకోర్టు పేర్కొంది. ఈడీ ప్రతి చర్య పాదర్శకంగా, ప్రమాణాలకు అనుగుణంగా ఉండాలని సుప్రీంకోర్టు పేర్కొంది. కానీ, ఈ కేసులో దర్యాప్తు సంస్థ తన అధికారాలను, విధులను అనుసరించడంలో విఫలమైందని వాస్తవాలు నిరూపించాయని పేర్కొంది. ఈడీ కక్షసాధింపు చర్యలకు పాల్పడకూడదని, చట్టబద్ధంగా వ్యవహరించాలని ఆదేశించింది. ప్రశ్నలకు నిందితులు సమాధానం ఇవ్వకపోవడంతో అరెస్టు చేయడం సరికాదని హెచ్చరించింది. మనీలాండరింగ్ చట్టం కింద వారు నేరానికి పాల్పడ్డారని చెప్పేందుకు కచ్చితమైన ఆధారాలను సేకరించి అరెస్టు చేయాలి తప్ప సమన్లకు సరిగా స్పందించలేదని ఎవరినీ అరెస్టు చేయకూడదని పేర్కొంది. అరెస్టు సమయంలో అందుకు గల కారణాలను కూడా నిందితులకు లిఖితపూర్వకంగా అందించాలని సుప్రీంకోర్టు పేర్కొంది. ఈడి మాజీ ప్రత్యేక న్యాయమూర్తి సుధీర్ పర్మార్ మరియు అతని మేనల్లుడు రూప్ కుమార్ బన్సాల్ (రియల్టీ సంస్థలో మూడో భాగస్వామి) లంచం ఆరోపణ కేసులో బన్సాల్ సోదరులను ఈడి అరెస్ట్ చేసింది. దీంతో రూప్‌కుమార్ బన్సాల్, బసంత్ బన్సాల్‌లపై సుధీర్ పర్మార్ అభిమానం చూపుతున్నట్లు విశ్వసనీయ సమాచారం ఉందని ఈడి కోర్టుకు తెలిపింది.

# వన్డే ప్రపంచకప్ సంగ్రామం షురూ..!

(మొదటిపేజీ తరువాయి)

10జట్ల కెప్టెన్లు పాల్గన్నారు. అలాగే బాలీవుడ్‌కు చెందిన ప్రముఖులు పాల్గన్నారు. గురువారం జరిగే తొలి మ్యాచ్‌లో డిఫెండింగ్ చాంపియన్ ఇంగ్లండ్‌తో న్యూజిలాండ్ తలపడనుంది. అహ్మదాబాద్ వేదికగా ఆ మ్యాచ్ జరగనుంది. ఇంగ్లండ్ జట్టు దుర్భేధ్యఫామ్‌లో ఉండగా.. న్యూజిలాండ్ జట్టు గాయాలతో సతమతమౌతోంది. న్యూజిలాండ్ కెప్టెన్ కేన్ విలియమ్సన్, టిమ్ సౌథీలు జట్టుకు దూరమయ్యే అవకాశాలు ఉన్నాయి. ఆ ఇద్దరూ ప్రస్తుతం గాయాలతో ఇబ్బందిపడుతున్నారు. 2015, 2019 వన్డే ప్రపంచకప్ టోర్నీల్లో న్యూజిలాండ్ జట్టు ఫైనల్‌కు చేరింది. మరోవైపు ఇంగ్లండ్ జట్టు మాత్రం మేటి బ్యాటర్లతో బలంగా కనిపిస్తోంది. బెన్ స్టోక్స్‌తో పాటు జోస్ బట్లర్, జానీ బెయిర్‌స్టో, లివింగ్‌స్టోన్, జో రూట్, డేవిడ్ మలన్, హ్యారీ బ్రూక్ లాంటి హార్డ్ హిట్టర్లతో ఆ జట్టు బలీయంగా ఉంది. ఐపిఎల్‌లో ఆడిన అనుభవం వారికి అనుకూలించే అవకాశాలున్నాయి. 2019 వన్డే ప్రపంచకప్ ఫైనల్లో ఇంగ్లండ్ బౌండరీల ఆధారంగా ట్రోఫీని తొలిసారి ముద్దాడింది.

**ఐసిసి వన్డే ప్రపంచకప్ షెడ్యూల్..**

5(గురు) ఇంగ్లండ్ ఐ న్యూజిలాండ్ అహ్మదాబాద్ మ.2.00గం..
6(శుక్ర) పాకిస్తాన్ ఐ నెదర్లాండ్స్ హైదరాబాద్ మ.2.00గం..
7(శని) బంగ్లాదేశ్ ఐ ఆఫ్ఘనిస్తాన్ ధర్మశాల ఉ.10.30గం..
దక్షిణాఫ్రికా ఐ శ్రీలంక ఢిల్లీ మ.2.00గం..
8(ఆది) ఇండియా ఐ ఆస్ట్రేలియా చెన్నై మ.2.00గం..
9(సోమ) న్యూజిలాండ్ ఐ నెదర్లాండ్స్ హైదరాబాద్ మ.2.00గం..
10(మంగళ) ఇంగ్లండ్ ఐ బంగ్లాదేశ్ ధర్మశాలల ఉ.10.30గం..
పాకిస్తాన్ ఐ శ్రీలంక హైదరాబాద్ మ.2.00గం..
11(బుధ) ఇండియా ఐ ఆఫ్ఘనిస్తాన్ ఢిల్లీ మ.2.00గం..
12(గురు) ఆస్ట్రేలియా ఐ దక్షిణాఫ్రికా లక్నో మ.2.00గం..
13(శుక్ర) న్యూజిలాండ్ ఐ బంగ్లాదేశ్ చెన్నై మ.2.00గం..
14(శని) ఇండియా ఐ పాకిస్తాన్ అహ్మదాబాద్ మ.2.00గం..
15(ఆది) ఇంగ్లండ్ ఐ ఆఫ్ఘనిస్తాన్ ఢిల్లీ మ.2.00గం..
16(సోమ) ఆస్ట్రేలియా ఐ శ్రీలంక లక్నో మ.2.00గం..
17(మంగళ) దక్షిణాఫ్రికా ఐ నెదర్లాండ్స్ ధర్మశాల మ.2.00గం..
18(బుధ) న్యూజిలాండ్ ఐ ఆఫ్ఘనిస్తాన్ చెన్నై మ.2.00గం..
19(గురు) ఇండియా ఐ బంగ్లాదేశ్ పూణే మ.2.00గం..
20(శుక్ర) ఆస్ట్రేలియా ఐ పాకిస్తాన్ బెంగళూరు మ.2.00గం..
21(శని) నెదర్లాండ్ ఐ శ్రీలంక లక్నో ఉ.10.30గం..
ఇంగ్లండ్ ఐ దక్షిణాఫ్రికా ముంబయి మ.2.00గం..
22(ఆది) ఇండియా ఐ న్యూజిలాండ్ ధర్మశాల మ.2.00గం..
23(సోమ) పాకిస్తాన్ ఐ ఆఫ్ఘనిస్తాన్ చెన్నై మ.2.00గం..
24(మంగళ) దక్షిణాఫ్రికా ఐబంగ్లాదేశ్ ముంబయి మ.2.00గం..
25(బుధ) ఆస్ట్రేలియా ఐ నెదర్లాండ్స్ ఢిల్లీ మ.2.00గం..
26(గురు) ఇంగ్లండ్ ఐ ఆస్ట్రేలియా బెంగళూరు మ.2.00గం..
27(శుక్ర) పాకిస్తాన్ ఐ దక్షిణాఫ్రికా చెన్నై మ.2.00గం..
28(శని) ఆస్ట్రేలియా ఐ న్యూజిలాండ్ ధర్మశాల ఉ.10.30గం..
నెదర్లాండ్స్ ఐ బంగ్లాదేశ్ కోల్‌కతా మ.2.00గం..
29(ఆది) ఇండియా ఐ ఇంగ్లండ్) లక్నో మ.2.00గం..
30(సోమ) ఆఫ్ఘనిస్తాన్ ఐ శ్రీలంక పూణే మ.2.00గం..
31(మంగళ) పాకిస్తాన్ ఐ బంగ్లాదేశ్ కోల్‌కతా మ.2.00గం..
నవంబర్1(బుధ) న్యూజిలాండ్ ఐ దక్షిణాఫ్రికా పూణే మ.2.00గం..
2(గురు) ఇండియా ఐ శ్రీలంక ముంబయి మ.2.00గం..
3(శుక్ర) నెదర్లాండ్స్ ఐ ఆఫ్ఘనిస్తాన్ లక్నో మ.2.00గం..
4(శని) న్యూజిలాండ్ ఐ పాకిస్తాన్ బెంగళూరు ఉ.10.30గం..
ఇంగ్లండ్ ఐ ఆస్ట్రేలియా అహ్మదాబాద్ మ.2.00గం..
5(ఆది) ఇండియా ఐ దక్షిణాఫ్రికా కోల్‌కతా మ.2.00గం..
6(సోమ) బెంగళూరు ఐ శ్రీలంక ఢిల్లీ మ.2.00గం..
7(మంగళ) ఆస్ట్రేలియా ఐ ఆఫ్ఘనిస్తాన్ ముంబయి మ.2.00గం..
8(బుధ) ఇంగ్లండ్ ఐ నెదర్లాండ్స్ పూణే మ.2.00గం..
9(గురు) న్యూజిలాండ్ ఐ శ్రీలంక బెంగళూరు మ.2.00గం..
10(శుక్ర) దక్షిణాఫ్రికా ఐ ఆఫ్ఘనిస్తాన్ అహ్మదాబాద్ మ.2.00గం..
11(శని) ఆస్ట్రేలియా ఐ బంగ్లాదేశ్ పూణే ఉ.10.30గం..
ఇంగ్లండ్ ఐ పాకిస్తాన్ కోల్‌కతా మ.2.00గం..
12(ఆది) ఇండియా ఐ నెదర్లాండ్స్ బెంగళూరు మ.2.00గం..
16(బుధ) సెమీఫైనల్-1 (1 ఐ 4) ముంబయి మ.2.00గం..
17(గురు) సెమీఫైనల్-2 (2 ఐ 3) కోల్‌కతా మ.2.00గం..
19(ఆది) ఫైనల్ అహ్మదాబాద్ మ.2.00గం..


# ఉత్కంఠ రేపుతున్న రామగుండం..

(మొదటిపేజీ తరువాయి)

పాలయ్యారు.సోమారపు సత్యనారాయణ ప్రియశిష్యుడిగా పారిశ్రామిక ప్రాంతంలో పేరుగాంచిన కోరుకంటి చందర్, 2018లో జరిగిన ఎన్నికల్లో చివరి క్షణంలో సోమారపు సత్యనారాయణపై రెబెల్ అభ్యర్థిగా పోటీలో నిలిచారు.స్వంత పార్టీ నేతలే రెబెల్ అభ్యర్థి కోరుకంటికి ప్రత్యక్షంగా పరోక్షంగా సహకరించి.. సోమారపును ఎన్నికల్లో ఓడించారని భావించి టీఆర్ఎస్ పార్టీని వీడి బీజేపీ పార్టీలో చేరారు.కాంగ్రెస్ పార్టీ నుండి ఠాకూర్ మక్కాన్ సింగ్, బీఆర్ఎస్ అభ్యర్థిగా సిట్టింగ్ ఎమ్మెల్యే కోరుకంటి చందర్, బీజేపీ పార్టీ నుండి సోమారపు సత్యనారాయణలు అసెంబ్లీ అభ్యర్థులుగా ఖరారయ్యారనే ప్రచారం నేపథ్యంలో బీజేపీ పార్టీకి రాజీనామా చేయడం అందరిని ఆశ్చర్యానికి గురిచేసింది.గతంలో పలుపార్టీల్లో పనిచేసిన అనుభవంతో పాటు అన్ని పార్టీలతో సత్సంబంధాల నేపథ్యంలో ఏదొక పార్టీ అభ్యర్థిగా ఉంటే ఇతర పార్టీలవాళ్ల మద్దతు తక్కువగా ఉంటుందని సోమారపు భావిస్తున్నారు. రెబెల్ అభ్యర్థిగా రంగంలోకి దిగితే కోరుకంటి చందర్ పై ఉన్న వ్యతిరేఖత తనకు అనుకూలం అవుతుందని,కార్మిక సంఘాల నాయకుల మద్దతు కూడా తనకే దక్కుతుందని భావిస్తున్నారు.ఈ ఆలోచనతో సోమారపు సత్యనారాయణ ఇండిపెండెంట్ గా పోటీలోకి దిగడం ఖాయమని తెలుస్తోంది. బీఆర్ఎస్ అభ్యర్థి అయిన కోరుకంటి చందర్ పై జరిపిన సర్వేల్లో సోమారపు ముందంజలో ఉన్నట్టు భావించిన ముఖ్యమంత్రి కేసీఆర్ తిరిగి బీఆర్ఎస్ పార్టీలోకి రావాలని స్వయంగా ఆహ్వానిం చినా ,సున్నితంగా తిరస్కరించినట్టు రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది.గత ఎన్నికల్లో చందర్ కు కేటీఆర్ మద్దతునివ్వడం వల్లే తాను ఓటమి పాలయ్యాయని, బీఆర్ఎస్ నుంచి తాను పోటీచేయడానికి అవకాశమిచ్చినా చందర్ మరో సారి ఇండిపెండెంట్ గా నిలుస్తాడని,కేటీఆర్ మరోసారి తనకు మద్దతు ఇవ్వడనే గ్యారంటీ ఏముందని సన్నిహితుల దగ్గర వాపోయినట్టు ప్రచారం జరుగుతోంది. ఏమైనా రామగుండం నియోజకవర్గంలో రాజకీయాలు రోజుకో కొత్త మలుపు తిరుగుతూ ఉత్కంఠ ను రేపుతున్నాయి.

# వచ్చే ఎన్నికల్లో గెలిచేది బిఆర్ఎస్‌యే : హరీశ్‌రావు

కోస్గి - ప్రభాత సూర్యుడు




మహిళలు మరింత బలోపేతమయ్యేలా కేసీఆర్ ఎన్నికల మేనిఫెస్టో సిద్ధం చేస్తున్నారని రాష్ట్ర వైద్యారోగ్యశాఖ మంత్రి హరీశ్ రావు అన్నారు. ఓటుకు నోటు కేసులో పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి జైలుకు వెళ్లడం ఖాయమన్నారు. నారాయణపేట జిల్లా కోస్గిలో 150 పడకల ఆస్పత్రిని ప్రారంభించడంతో పాటు పలు అభివృద్ధి పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. అనంతరం ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన ప్రగతి నివేదన సభలో పాని మాట్లాడారు.”వచ్చే ఎన్నికల్లో గెలిచేది బిఆర్ఎస్‌నే. కేసీఆర్.. హ్యాట్రిక్ సీఎం అవుతారు. బిఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన ఏడాదిలో పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ద్వారా కొడంగల్ నియోజకవర్గంలో లక్షా యాభైవేల ఎకరాలకు సాగునీరు అందిస్తాం. అధికారంలో ఉన్న కర్ణాటకలో.. ఇచ్చిన హామీలను నెరవేర్చలేని కాంగ్రెస్ తెలంగాణలో ఏం చేయగలదు? కాంగ్రెస్ పాలనలో ‘నేను రాను బిడ్డో.. సర్కార్ దవాఖానాకు’ అని పాడుకునే వారు. కోస్గిని రెవెన్యూ డివిజన్ చేయడం.. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ఏర్పాటుపై ముఖ్యమంత్రితో చర్చించి నిర్ణయం తీసుకుంటాం. రాష్ట్రంలో బిజెపి లేచేది లేదు, కాంగ్రెస్ గెలిచేది లేదు. మాటలు చెప్పే సర్కార్ కావాలా? చేతల సర్కార్ కావాలా? 3 గంటలు విద్యుత్ చాలు అనే రేవంత్ రెడ్డి కావాలా.. 24గంటలు కరెంట్ ఇచ్చే కేసీఆర్ కావాలా? కాంగ్రెస్ నేతలు అరచేతిలో వైకుంఠం చూపిస్తారు” అని హరీశ్‌రావు అన్నారు.

## కేసీఆర్‌కు
# అధిష్టానం మోడీనే

(మొదటిపేజీ తరువాయి)

ఎటువైపో తేల్చుకోవాలని కోరారు. బీఆర్ఎస్ ఏడు స్థానాల్లో, బీజేపీ తొమ్మిది స్థానాల్లో, ఎంఐఎం ఒక స్థానంలో పోటీ చేసేలా అవగాహన కుదిరిందని చెప్పారు. బుధవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జి మాణిక్‌రావు ఠాక్రే, కార్యదర్శి మన్సూర్ అలీఖాన్, మాజీ ఎంపీలు అంజన్‌కుమార్‌యాదవ్, మల్లు రవి, పొన్నం ప్రభాకర్, వార్‌రూమ్ ఇంచార్జి రోహన్‌గుప్తాతో కలిసి రేవంత్ విలేకర్లతో మాట్లాడారు. బీఆర్ఎస్‌కు మద్దతుపై ఎంఐఎం పునరాలోచించుకోవాలని విజ్ఞప్తి చేశారు. బీజేపీ, బీఆర్ఎస్ ఒక్కటే%ూ%మోడీ, కేసీఆర్‌ది ఫెవికాల్ బంధంల వారిది గల్లీలో కుస్తీ, ఢిల్లీలో దోస్తీ అని ఎద్దేవా చేశారు. అలాంటి వారికి అసదుద్దీన్ ఎలా మద్దతు ఇస్తారంటూ ప్రశ్నించారు. ఎంఐఎం ఎవరివైపు నిలబడుతుంది%ూ%బీజేపీతో దోస్తీ కడుతున్న బీఆర్ఎస్‌తోనా? బీజేపీ, బీఆర్ఎస్‌ను ఓడించాలంటున్న కాంగ్రెస్‌తోనా స్పష్టం చేయలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్, బీజేపీ ఫెవికాల్ బంధం గురించి నిజామాబాద్ సాక్షిగా మోడీ బయటపెట్టారని వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ అంటే బీజేపీ రిస్తేదార్ సమితి అని ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ ముందే చెప్పారని గుర్తు చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని సర్వేలు పేర్కొంటున్న నేపథ్యంలో ప్రభుత్వ వ్యతిరేక ఓటును చీల్చి కేసీఆర్‌ను గెలిపించేందుకే ప్రధాని మోడీ తెలంగాణలో పర్యటిస్తున్నారని విమర్శించారు. పదేండ్లలో విభజన హామీల్లో ఏ ఒక్క హామీ నెరవేర్చే ప్రయత్నం చేయలేదని బీజేపీ ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ ఏర్పాటు ప్రక్రియను మోడీ అపహాస్యం చేశారన్నారు. ఢిల్లీ లిక్కర్ స్కాంలో కవితను అరెస్టు చేయొద్దని కేసీఆర్ అడిగిన విషయాన్ని కూడా మోడీ చెప్పాల్సిందని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ ఆదేశాలతోనే బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిని మార్చారని ఆరోపించారు. బీఆర్ఎస్ దోపిడీలో బీజేపీకి వాటాలు వెళుతున్నాయి కాబట్టే మోడీ చర్యలు తీసుకోవడం లేదన్నారు. కేసీఆర్ అవినీతిపై ఈడీ, సీబీఐ, ఐటీ విచారణ చేయడం లేదని విమర్శించారు. కేసీఆర్‌కు నీళ్లు అంటే.. కవిత కన్నీళ్లు గుర్తొస్తాయనీ, నిధులు అంటే దోపిడీ సొమ్ము, నియామకాలు అంటే కొడుకును సీఎం చేయడం గుర్తొస్తాయని విమర్శించారు. కేసీఆర్ కొల్లగొట్టిన సొమ్ములతోనే మోడీకి ఆయన దర్బారులో సన్మానం చేశారని విమర్శించారు. ఇదంతా కనిపించే ఒకవైపు మాత్రమేననీ, మరి ఎన్నికల కోసం పంపించిన కనిపించని వేల కోట్ల సంగతేంటని ప్రశ్నించారు. బీఆర్ఎస్ దోపిడీపై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నిజామాబాద్ సభలో మోడీ వ్యాఖ్యలతో కేసీఆర్ అధిష్టానం నరేంద్రమోడీ అని స్పష్టత వచ్చిందన్నారు. బండారం బయటపడిందనే కాంగ్రెస్‌పై బీజేపీ, బీఆర్ఎస్ ఆరోపణలు చేస్తున్నారన్నాయని చెప్పారు. వాళ్లిద్దరూ కాంగ్రెస్‌ను ఉమ్మడి శత్రువుగా భావిస్తున్నారని చెప్పారు. మోడీ చెప్పింది నిజమో, కాదో కేసీఆర్ చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రజల దృష్టిని మరల్చడానికే నాపై హరీశ్‌రావు ఆరోపణలు చేస్తున్నారని వ్యాఖ్యానించారు. వాళ్ళు జైలుకెళ్లే టైం వచ్చిందనే తనపై ఆరోపణలు చేస్తున్నారని చురకలు అంటించారు. కొడంగల్‌లో పదేండ్లు నేను చేసిన అభివృద్ధి%ూ% ఐదేండ్లలో వాళ్లు చేసిన అభివృద్ధిపై చర్చ పెడదామని సవాలు విసిరారు. కోస్గి, కొడంగల్, మద్దూరులకు ఆస్పతులు తీసుకొస్తే వాటిని వాళ్లు ఇప్పటికీ పూర్తి చేయలేదన్నారు. ‘నేను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడే బస్‌డిపో కోసం 5 ఎకరాలు కొని ఇచ్చామన్నారు. బిల్లా, రంగాలు ఇద్దరూ కొడంగల్ రావాలి. కొడంగల్ అభివృద్ధిపై చర్చకు తాను సిద్ధమని హరీశ్‌రావుకు రేవంత్ సవాలు విసిరారు.

# పల్లె నుండి ప్రపంచ ఆర్థికవేత్తగా ఎదిగిన "రవీందర్ రేనా"




● సాధన చేయుమురా నరుడా సాధ్యం కానిది లేదురా!

● అలవాటైతే విషమే అయినా హాయిగా తాగుట సాధ్యమురా!

● దాశరథి గారు రచించిన ఈ పాట భక్తులకు భగవంతుని పట్ల మరింత భక్తిని కలిగించింది. ఎంతోమంది నిరాశ ప్రజలను ఉత్సాహ పరిచింది. నిరుపేద విద్యార్థులను ప్రభావితం చేస్తూ వారిని ప్రయోజకులను చేసింది. చదువుకు పేదరికం అడ్డంకి కాదని, అవరోధాలను అవకాశాలుగా మార్చుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించేలా స్ఫూర్తినిచ్చింది. ఈ చదువులు మనకెందుకులే అనుకున్న నిరుపేద విద్యార్థుల మదిలో చదవాలనే ఆశను రేకెత్తించాయి వారి ప్రతిభను ఖండాంతర ఖ్యాతి గడించేలా చేసింది. పల్లె వాసులను పట్నం వైపు వెళ్లేలా ప్రభావితం చేసింది. పల్లెటూరి ప్రతిభను ప్రపంచానికి చాటి చెప్పింది.

మనిషై పుట్టినవాడు కారాదు మట్టిబొమ్మ!
పట్టుదలే ఉంటే కాగలడు మరో బ్రహ్మ! అన్నట్టుగా ప్రతి మనిషికి సాధించాలనే పట్టుదల, దృఢ సంకల్పం, తపన, తపస్సు ఉంటే మనిషి సాధించలేనిది ప్రపంచంలో ఏదీ లేదనడంలో సందేహం లేదు. ప్రతి మనిషి జీవితంలో అవరోధాలు, ఆటంకాలు సహజమే కానీ వాటిని అవకాశాలుగా మలచుకుంటే ఎన్నో అద్భుతాలు సృష్టించవచ్చని మరోసారి నిరూపించిన ఉస్మానియా లో వికసించిన పేదింటి విద్య కుసుమం, సర్కార్ బడి నుంచి అంతర్జాతీయ ఎకనామిక్స్ ప్రొఫెసర్ గా ఎదిగిన తెలంగాణ వ్యక్తి, స్నేహశీలి, మృదుస్వభావి, విద్యావేత్త, అనన్య ప్రతిభ కలిగిన రచయిత, సంపాదకుడు, సలహాదారు, బహుభాషా కోవిదుడు, "రవీందర్ రేనా".

"రవీందర్ రేనా" గారు ఒక సామాన్య రైతు కుటుంబంలో పుట్టి, ఎన్నో అవరోధాలను ఎదుర్కొని ఎదురులేని శక్తిగా, స్వయం కృషితో అసామాన్య విద్యావేత్తగా, తెలంగాణ బిడ్డగా అంతర్జాతీయ ఎకనామిక్స్ ప్రొఫెసర్ గా ఆసియా-పసిఫిక్, ఆఫ్రికాలో 31 సంవత్సరాలకు పైగా బోధన మరియు పరిశోధన రంగంలో ఆయన ప్రతిభను గుర్తించి ఆయా దేశాలు అంతర్జాతీయ అత్యున్నత పురస్కారాలతో సత్కరించడం తెలంగాణ ప్రజలందరికీ గర్వకారణం.

రవీందర్ రేనా ప్రస్తుతం రష్యాలోని సెయింట్ పీటర్స్‌బర్గ్ స్టేట్ యూనివర్శిటీలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ వరల్డ్ ఎకానమీ, ఫ్యాకల్టీ ఆఫ్ ఎకనామిక్స్‌లో విజిటింగ్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్నారు.

**విద్యార్హతలు:**

తెలంగాణ, హైదరాబాద్ లోని ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఆర్థికశాస్త్రంలో పి హెచ్ డి (గోల్డ్ మెడల్), ఎం. ఫిల్. ఎకనామిక్స్‌లో ఎంఏ పూర్తి చేశారు. తెలంగాణ, వరంగల్ లోని కాకతీయ యూనివర్సిటీ లో ఎల్ ఎల్ బి. (బ్యాచిలర్ ఆఫ్ లీగల్ లాస్) పూర్తి చేశారు. తమిళనాడు అన్నామలై విశ్వవిద్యాలయం లో బి.ఇడి. (బ్యాచిలర్ ఆఫ్ ఎడ్యుకేషన్) పూర్తి చేశారు.




వరంగల్ లోని కాకతీయ యూనివర్సిటీ లో ఎకనామిక్స్‌లో బి ఏ పూర్తి చేసారు.

**అవార్డులు:**

2011లో నమీబియా సైన్స్ అండ్ టెక్నాలజీ విశ్వవిద్యాలయం నుండి ఉత్తమ పరిశోధకుడి అవార్డును అందుకున్నారు.
2012లో అమెరికన్ బయోగ్రాఫిక్ ఇన్స్టిట్యూట్ ద్వారా మ్యాన్ ఆఫ్ ది అవార్డు అందుకున్నారు.
2012 నుంచి 2022 వరకు విద్య రంగంలో ఆయన అందించిన సేవలకు పలు అవార్డులు అందుకున్నారు.
2022 లో డర్బన్ యూనివర్సిటీ ఆఫ్ టెక్నాలజీ వారిచే ఉత్తమ పరిశోధకుడిగా గుర్తింపు లభించింది.
2023 లో ఇంటర్నేషనల్ కౌన్సిల్ ఫర్ ఎడ్యుకేషన్, రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ వారిచే ఏకలవ్య అవార్డు అందుకున్నారు.
2023 ఒలింపస్ ఇంటర్నేషనల్ అవార్డు అందుకున్నారు.

**అంతర్జాతీయ గుర్తింపు:**

ఐర్లాండ్, యునైటెడ్ కింగ్‌డమ్‌లో అండర్ గ్రాడ్యుయేట్ అవార్డును అందుకున్నారు.
అతని పరిశోధన, రచనల ఆధారంగా, అమెరికన్ హిస్టారికల్ సొసైటీ, వరల్డ్ హూ ఈజ్ హూ ఇంటర్నేషనల్‌లో అతని ప్రొఫైల్‌ను నమోదు చేసింది.
అతను ప్రపంచంలోని టాప్ 01% పరిశోధకులలో ఒకడు.
డబ్లిన్, ఐర్లాండ్, యునైటెడ్ కింగ్‌డమ్‌లో అండర్ గ్రాడ్యుయేట్ అవార్డు మరియు గ్లోబల్ ఎకనామిక్స్ జడ్జిస్ ప్యానెల్ చైర్మన్ గా ఎంపిక చేశారు.
అంతర్జాతీయ స్థాయిలో తెలంగాణ వ్యక్తికి దక్కిన అరుదైన గౌరవం.

**ప్రచురణలు:**

పరిశోధన పుస్తకాలు - 10బీ పాఠ్యపుస్తకాలు - 5బీ స్టడీ మెటీరియల్ - 4, జర్నల్ పబ్లికేషన్స్ (పీర్ రివ్యూడ్ ) - 150, అంతర్జాతీయ -120బీ జాతీయ -31, సవరించిన పుస్తకాలలో అధ్యాయాలు- 50, వార్తా పత్రికలు, మ్యాగజైన్‌లు మరియు వెబ్‌సైట్‌లలో కథనాలు 125 కంటే ఎక్కువ.

**బి సి రిజర్వేషన్ కోసం పోరాటం:**

1995లో ఉస్మానియాలో చదువుతున్న సమయంలో వెనుకబడిన బీసీ వర్గాలకు రిజర్వేషన్లు కల్పించాలని ఆర్.కృష్ణయ్య తదితరులు నేతృత్వంలో విద్యార్థి నాయకుడిగా రవీందర్ రేనా పోరాడారు. ఆ సమయంలో ఉస్మానియా విద్యార్థులు పెద్ద సంఖ్యలో ఢిల్లీ వెళ్లి అప్పటి ప్రధాని పీవీ నర్సింహారావుతో బీసీలకు సముచిత రిజర్వేషన్లు కల్పించాలని అనేక చర్చలు జరిపారు. రవీందర్ రేనా నిరుపేదలకు న్యాయం కోసం తీవ్రంగా పోరాడిన విద్యార్థి నాయకుడు.

**కుటుంబ నేపథ్యం, విద్యాభ్యాసం:**

రవీందర్ రేనా గారు తెలంగాణ రాష్ట్రం, కరీంనగర్ జిల్లా, ఎర్రబెల్లి గ్రామంలో నిరుపేద రైతు కుటుంబానికి చెందిన చంద్రమౌళి, రాజమ్మ దంపతులకు సెప్టెంబర్ 18, 1969 నాడు జన్మించారు. 1975 నాటి కాలంలో ఎర్రబెల్లి గ్రామం



ఎలాంటి సౌకర్యాలు నోచుకోని పల్లె కనీసం బస్సు, కరెంటు, త్రాగు నీరు సౌకర్యం లేని గ్రామం. ఎర్రబెల్లి గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో ఒకటవ తరగతి నుండి ఏడవ తరగతి వరకు ఆయన విద్యాభ్యాసం కొనసాగింది. గురువులు రవీందర్ గారికి చదువు పట్ల ఉన్న ఆసక్తిని గమనించి ఇంకా పై చదువులు చదవాలని మన గ్రామానికి మంచి పేరు ప్రఖ్యాతలు తేవాలని ప్రోత్సహించేవారు. గురువుల ప్రోత్సాహమే ఆయనలో పట్టుదల పెంచింది. కనీసం చదవడానికి కరెంట్ సౌకర్యం లేనప్పటికీ మనసుంటే మార్గాలెన్నో అన్నట్లుగా కిరోసిన్ దీపం సహాయంతో మొక్కవోని దీక్షతో చదివారు. ఆ తర్వాత ఎనిమిదొవ తరగతి చదువుకునేందుకు తన గ్రామంలో పాఠశాల లేనందున ఎర్రబెల్లి నుండి భీమదేవరపల్లి మండలం ముల్కనూర్‌లోని జిల్లా పరిషత్ పాఠశాల వరకు ప్రతి రోజు కాలినడకన వెళ్లి ఎనిమిదో తరగతి నుంచి పదో తరగతి పూర్తి చేశాడు. అంతేకాదు 10వ తరగతి చదువుతున్నప్పుడు పుస్తకాలు, పరీక్ష ఫీజులు కట్టేందుకు డబ్బులు లేని సమయంలో తల్లి వద్ద డబ్బులు లేవని గ్రహించి ఊళ్ళో కూలి పనులు చేసి పుస్తకాలు కొని చదివి పాసయ్యాడు. చదువుపై ఆయనకున్న ఆసక్తికి ఇది నిదర్శనం. హైస్కూల్‌లో గణిత ఉపాధ్యాయుడు సుదర్శన్ రెడ్డి మరియు ప్రాథమిక పాఠశాలలో శ్రీ సోమలింగం వంటి చాలా మంది ఉపాధ్యాయుల నుండి ప్రేరణ పొందారు. హుజూరాబాద్‌లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ పూర్తి చేశారు. అనంతరం హన్మకొండ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డిగ్రీ పూర్తి చేశారు. డిగ్రీ చదివే సమయంలో పుస్తకాలు కొనేందుకు డబ్బులు లేకపోవడంతో బట్టల దుకాణంలో నెలకు 80 రూపాయల జీతంతో దినసరి కూలీగా పనిచేస్తూ డిగ్రీ పాసయ్యారు. బాల్యమంతా కష్టాలు కన్నీళ్ళతోనే గడిచింది. తల్లి గ్రామంలో కూలి పనులు చేస్తూ కుటుంబాన్ని పోషించేది. తల్లి కష్టాలు చూడలేక చలించిపోయాడు, తనను నమ్ముకున్న కుటుంబాన్ని కష్టాల నుంచి గట్టెక్కించేందుకు చదువు సరైన మార్గమని, కష్టాలను అధిగమించేందుకు చదువు ఆయుధమని భావించాడు. తర్వాత పై చదువుల కొరకు హైదరాబాద్ లోని ఉస్మానియా విశ్వవిద్యాలయంలో చిన్న చిన్న పార్ట్ టైం ఉద్యోగాలు చేసుకుంటూ పిఎచ్. డి పూర్తి చేశారు. ఆయన ప్రతిభకు పి హెచ్ డి లో గోల్డ్ మెడల్ రావడం విశేషం, ఎం. ఫిల్. ఎకనామిక్స్‌లో ఎంఏ, వరంగల్‌లోని కాకతీయ యూనివర్సిటీ నుంచి ఎల్ఎల్‌బీ, తమిళనాడు అన్నామలై యూనివర్సిటీ నుంచి బీఈడీ, కాకతీయ యూనివర్సిటీ నుంచి ఆర్థిక శాస్త్రంలో బీఏ పూర్తి చేశారు. ఉన్నత చదువులు చదివి, అంతర్జాతీయ ఎకనామిక్స్ ప్రొఫెసర్ గా పనిచేస్తున్నప్పటికీ ఆయనది ఎంతెత్తు ఎదిగిన ఒదిగి ఉండాలనే తత్వం. బాల్యమంతా బాధల తోనే గడిచిన ఎన్ని అవరోధాలు ఎదురైనా పట్టుసడలని పట్టుదలతో ప్రయత్నించి విజయాలను సొంతం చేసుకున్నారు. మూర్తీభవించిన మానవత్వానికి మరో పేరు రవీందర్ రానే. పలు దేశాలలో ప్రొఫెసర్‌గా సేవలందిస్తూ స్వదేశం పై మమకారంతో నిర్విఘ్నంగా, నిర్విరామంగా శ్రీశ్రీ విశ్వవిద్యాలయం వంటి సంస్థలలో విజిటింగ్ ప్రొఫెసర్‌గా మరియు న్యూఢిల్లీలోని స్వర్ఫ్ గ్లోబల్ బిజినెస్ స్కూల్‌లో ప్రొఫెసర్‌గా సేవలందిస్తూ, తన కొడుకు మరియు కుమార్తెను కూడా స్వదేశంలోనే చదివిస్తుండడం ఇది దేశంపై ఆయనకున్న ప్రేమను తెలియజేస్తుంది. అతని విద్యాభ్యాసమంతా భారతదేశంలోనే కొనసాగింది. బోధన మరియు పరిశోధనలో 31 సంవత్సరాల అనుభవం. భారతీయ సేవా 5 సంవత్సరాలుబీ 26 ఏళ్లుగా విదేశాల్లో ఉద్యోగం చేస్తున్నాడు. అతను ప్రపంచ స్థాయి వేదికలపై పలు సామజిక ఆర్థిక సమస్యలపై విలువైన సలహాలు సూచనలు ఇస్తూ 42 కంటే ఎక్కువ దేశాలు సందర్శించాడు మరియు ఎరిట్రియా, పాపువా న్యూ గినియా, నమీబియా, దక్షిణాఫ్రికా, రష్యా, స్విట్జర్లాండ్ మొదలైన దేశాల్లో పనిచేశాడు. చదువుకు పేదరికం అడ్డుకాదని నిరూపించిన రవీందర్ రానే గారి జీవితం నిరుపేద విద్యార్థులకు ఆదర్శం.

**యువతకు సందేశం:**

ఆశయ సాధనకు పేదరికం అడ్డు కాజాలదని, ప్రతి విద్యార్థి తన సంకల్పాన్ని ఏకలవ్యుడి బాణంలా ఎక్కుపెట్టి లక్ష్యసాధనే ఊపిరిగా తను అనుకున్న గమ్యం చేరుకునే దిశగా పట్టుసడలని ప్రయత్నం చేస్తూ సాధించేవరకు శ్రమించాలి. అప్పుడే విజయం మన సొంతం. అసాధ్యమనే పదంలో "అ" అనే అక్షరాన్ని పక్కన పెడితే మనిషి జీవితంలో ఏదైనా సాధ్యమే. ప్రతి విద్యార్థికి క్రమశిక్షణ, దృఢ సంకల్పం, కృషి ఉంటే విజయం సాధించడం తథ్యం. సమస్యలు వచ్చాయని సతమత పడకుండా అవరోధాలన్నిటినీ అవకాశాలుగా మలచుకొని నిరంతర కృషితో తమ ఆశయాలను నెరవేర్చుకోవాలని పలు అంతర్జాతీయ సదస్సుల్లో యువతకు ఆయన సందేశాన్ని అందించారు.



వ్యాసకర్త
కోట దామోదర్
మొబైల్: 9391480475

## ఏసీబీ వలలో
## డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ బాయిలర్స్

**ఇబ్రహీం పట్నం - ప్రభాత సూర్యుడు :** లంచం తీసుకుంటూ డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ బాయిలర్స్ ఏసీబీ అధికారులకు దొరికిపోయాడు. డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ బాయిలర్స్ సత్యనారాయణ కొండపల్లి ఐడిఏ లోని సెంటారస్ ఫార్మా కంపెనీలో కొత్త బాయిలర్ ఏర్పాటు చేయడం కోసం ఐదు లక్షల యాభై వేలు డిమాండ్ చేశారు. ఫైనల్ గా మూడు లక్షల యాభై వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. దాంతో సెంటారస్ ఫార్మా కంపెనీ యజమాని బాలచంద్రారెడ్డి ఏసీబీ అధికారులకు ఫిర్యాదు చేసారు. డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ బాయిలర్స్ సత్యనారాయణ అసిస్టెంట్ నాగభూషణంను రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. నాగభూషణం దగ్గర నుంచి రెండు లక్షల పదివేలు రూపాయలు స్వాధీనం చేసుకున్నారు. డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ బాయిలర్స్ సత్యనారాయణ కూడా ఏసీబీ అధికారులు అదుపులోకి తీసుకున్నారు.

## ఈ నెల 13 నుంచి 25 వరకు దసరా సెలవులు

**హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు :** బతుకమ్మ, దసరా పండుగలను పురస్కరించుకొని రాష్ట్రంలోని బడులకు విద్యాశాఖ సెలవులు ప్రకటించింది. ఈ నెల 13 నుంచి 25 వరకు 13 రోజుల పాటు ప్రభుత్వ, ప్రైవేట్ బడులకు సెలవులు ఉంటాయని తెలిపింది.రాష్ట్రంలోని అన్ని రకాల స్కూళ్లు ఈ సెలవులను పాటించాలని సూచించింది. ఇంటర్మీడియట్ కాలేజీలు మాత్రం 19 నుంచి 25 వరకు సెలవులివ్వాలని పేర్కొన్నది.

## కుట్టు మిషన్ శిక్షణా పొందిన మహిళలకు సర్టి?పికేట్లు అందజేత

### - రోటరీ క్లబ్ అధ్యక్షుడు డిఎమ్ రావు

**అరకులోయ -ప్రభాత సూర్యుడు :** అరుకులోయ మండలంలో గిరిజన భవనం లో రొటరీ క్లబ్ విశాఖపట్నం సంస్థ ద్వారా కుట్టు మిషన్ శిక్షణా పొందిన మహిళలకు 100 మందికి సర్టిఫికెట్ అందించారు మహిళలను ఉద్దేశించిన డి ఎమ్ రావు రొటరీ క్లబ్ సంస్థ ప్రెసిడెంటు మాట్లాడుతూ ఈ రోజుల్లో మహిళలు చేయలేది ఏది లేదు అని అన్ని రంగాల్లో ముందున్నారని అన్నారు చదువుకొని పరిస్తితులు అనుకూలంగా లేనప్పుడు యి కుట్టు మిషన్లు శిక్షణ అనేక రకాలుగా ఉపయొగకరం ఉంటుందన్నారు భవిష్యత్ లో దీన్ని కొసాగింపుగా మహిళలంతా గ్రూప్ గా ఏర్పడి కటింగు టిచ్చింగ్ మగ్గం వర్క కంప్యుటర్ నైపుణ్యం ఇంగ్లిషు రాయడం మాట్లాడం నెర్చుకోవాలని వాటికి మా వంతు సహాయ సహకారం అందిస్తున్నారు ట్రెయింగ్ అయ్యిన కుట్టు మిషన్లు లేని వారికి బ్యాంక్ ద్వారా సబ్సిడీ ద్వారా లోన్ వచ్చేలా దానికి యి సర్టిఫికెట్ ఉపయోగపదుతుందీ అని అన్నా రు అలాగే రొటరీ క్లబ్ విశాఖపట్నం సంస్ట కమ్యూనిటీ చైర్ మణిమాల



మాట్లాడుతూ మహిలలూ ఇప్పుడు 33 శాతం రిజర్వేషన్లు కుడా సాదించ్చికున్నము ఇంట్లో ఉండి మనం ఎం చెయలేము అని అనుకోవద్దు మనం తలుచుకుంటే మనం అన్ని పనులు చేయగలం 100 మంది మహిలలూ ట్రైనింగ్ అవ్వడం చాలా సంతోషం గా ఉంది ఇంకా మనం పెయింటింగ్స్, మట్టి కళాఖండాలు కెమెరా మెకింగ్ నైపుణ్యం నేర్చుకుంటే మేము సహకారం అందిస్తున్నారు అన్ని వేళ్ల రొటరీ క్లబ్ విశాఖపట్నం సంస్ట అందుబాటులో ఉంటుంది అన్నారు భవిష్యత్ లో గిరిజన ఉత్పత్తి తో మహిలల తో మెకింగ్ చేసి మార్కెటింగ్ చేసేలా ప్లాన్ చేదాం అని అన్నారు ఈకార్యక్రమం వివి జయ గిరి బాల నేస్తం క్లబ్ జిల్లా కన్వీనర్ అద్యక్షతన జరిగింది ఉ కార్యక్రమం లో శ్యాంశేఖర రొటరీ క్లబ్ మెంబర్, అశోక్ జైయిన్ రొటరీ క్లబ్ మెంబర్ పాల్గోన్నారు సంస్ట అతిధులు లకు డప్పులు ధింసా తో మహిలలంతా స్వాగతం పలికారు అంతరం రొటరీ చేతుల మీదుగా ప్రతి ఒక్కరికి సర్టిఫికెట్ లు అందించారు ఈ.కార్యక్రమం లో కిల్లో.భాగ్యవతి ట్రెయింగ్ టీచర్ కమిటి మెంబర్లు కొసల్య నిర్మల వసంత రాధిక రమలక్ష్మి సహనాభి తదితరులు పాల్గొన్నారు

### ఈ నెల 6 నుంచి అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో

## ముఖ్యమంత్రి అల్పాహారం ప్రారంభం



హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు : ఈ నెల 6 నుంచి రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ముఖ్యమంత్రి అల్పాహార పథకాన్ని ప్రారంభించాలని అన్ని జిల్లాల కలెక్టర్లను రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఆదేశించారు. మంగళవారం రాత్రి కలెక్టర్‌తోపాటు ఉన్నతాధికారులతో నిర్వహి ంచిన టెలి కాన్ఫరెన్స్‌లో ఆమె మాట్లాడారు. ఈ మేరకు అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఏర్పాట్లు పూర్తి చేయాలని, రంగారెడ్డి జిల్లాలో ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు ఈ పథకాన్ని ప్రారంభిస్తారని తెలిపారు. ఈ నెల 14 నాటికి రాష్ట్రవ్యాప్తంగా 85 లక్షల బతుకమ్మ చీరల పంపిణీని పూర్తి చేయాలని చెప్పారు. రాష్ట్రంలో యువతకు 18 వేల స్పోర్ట్స్ కిట్ల పంపిణీని వేగవంతం చేయాలని సూచించారు. సమావేశంలో ఆయా శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## మీరు కుర్చీకి అతుక్కుపోయి పనిచేస్తారా?

**- అయితే మీకు హృద్రోగ ముప్పు పొంచి ఉన్నట్టే!**

హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు : మీరు కుర్చీకి అతుక్కుపోయి పనిచేస్తారా? శారీరక శ్రమ అస్సలు చేయారా? అయితే మీకు హృద్రోగ ముప్పు పొంచి ఉన్నట్టే! దీర్ఘకాలిక వ్యాధులు దరిచేసే సమయం ఆసన్నమైనట్టే! వారానికి కనీసం 3 గంటలైనా ఫిజికల్ యాక్టివిటీ లేనివారికి దీర్ఘకాలిక వ్యాధుల ముప్పు ఉంటుందని జాతీయ పోషకాహార సంస్థ (ఎన్‌ఐఎన్) నిర్వహించిన తాజా అధ్యయనంలో తేలింది. గంటల తరబడి కుర్చీలకు పరిమితమయ్యే ఉద్యోగాలు చేసేవారు ఎక్కువ శాతం ఒత్తిడికి గురికావడంతో గుండెపోటు, డయాబెటిస్, హైబీపీ, బీపీతోపాటు గుండె వ్యాధులు పెరుగుతున్నాయని తేల్చారు. 22 శాతం మంది మాత్రమే వ్యాయామంఐటీ, ఐటీయేతర ఉద్యోగుల జీవన శైలిని పరిశీలించిన ఎన్‌ఐఎన్ సైంటిస్టులు.. 22 శాతం మంది మాత్రమే శారీరక వ్యాయామాలకు ప్రాధాన్యం ఇస్తున్నట్టు గుర్తించారు. కనీసం 8 గంటలపాటు పనిచేసేవారు ఉదయం లేదా సాయంత్రం వేళల్లో శారీరక వ్యాయామాలు లేదా కదలికలు చేయడం వలన గుండె రక్తప్రసరణ మెరుగు పడటమే కాకుండా రక్తనాళాల్లో కొవ్వులు పేరుకుపోయే ప్రమాదం కొంత మేర తగ్గుతుందని సూచించారు.

## దుర్గం చెరువుపై సైక్లింగ్ వాక్తన్

**- సైక్లింగ్ టు వోట్ - వాక్ టు వోట్ పేరుతో వాక్తన్**

మాదాపూర్ -ప్రభాతసూర్యుడు: బుధవారం నాడు హైదరాబాద్ దుర్గం చెరువుపై సైక్లింగ్ వాక్తన్ నిర్వహించారు. సైక్లింగ్ టు వోట్ - వాక్ టు వోట్ పేరుతో వాక్తన్ జరిగింది. ఈ కార్యక్రమం లో చీఫ్ ఎలక్షన్ కమిషనర్ ఆఫ్ ఇండియా రాజీవ్ కుమార్, కమిషనర్లు అరుణ్ గొయల్ అనూప్ చంద్ర పాండ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. రాష్ట్ర ఎన్నికల అధికారి వికాస్ రాజ్, సైబరాబాద్ సీపీ స్టిపెన్ రవీంద్ర, అధికారులు తదితరులు హాజరయ్యారు. సైక్లిస్ట్ లు, వాకర్స్ భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ప్రతీ ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలనే అవగాహన కార్యక్రమం నిర్వహిచారు. చీఫ్ ఎలక్షన్ కమిషనర్ రాజీవ్ కుమార్ ముందు విద్యార్థులు ఓటు హక్కు వినియోగి ంచుకోవాలని నాటకం ద్వారా చేసి చూపించారు అయన సైక్లిస్ట్ లతో ముచ్చటించారు. ప్రతీ ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని ప్రతిజ్ఞ చేయించారు.

## విపక్ష నేతలపై కేసులు ఎత్తివేయాలి

నరసాపురం -ప్రభాత సూర్యుడు : ప్రతిపక్ష నాయకులను జైల్లో పెడితే ఎన్నికలలో సునాయాసంగా గెలవ గలమన్న దురాలోచనతోనే ముఖ్యమంత్రి జగన్ మెహన్ రెడ్డి మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ను అక్రమంగా అరెస్టు చేయించారని ఎన్నారై,టిడిపి నాయకుడు కొవ్వలి రామ్మోహన్ నాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ను విడుదల చేయాలని గత 24 రోజులుగా టిడిపి నాయకులు కార్యకర్తలు చేస్తున్న దీక్షా శిబిరానికి ఎన్నారై కొవ్వలి రామ్మోహన్ నాయుడు తన అనుచరులతో ర్యాలీగా వచ్చి దీక్షా శిబిరంలో విన్నూత్న నిరసన చేసారు.ప్రతిపక్ష నేతనలను అక్రమంగా జైలులో విధంగా తమ చేతులకు సంకెళ్లు వేసుకుని నిరసన తెలిపారు..ఈ సందర్భంగా రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ రాష్ట్రంలో నియంతృత్వ పాలన కొనసాగుతుందని ప్రజలు ప్రజాస్వామ్యంగా ఎన్నుకున్న ప్రభుత్వంలో తమ భావ స్వేచ్ఛను కోల్పోయారని అన్నారు. రాష్ట్రం లో ప్రజలు తమ భావాలను వ్యక్తపరచలేకపోతున్నారని అలా చేస్తే అక్రమ కేసులు బనాయిస్తున్నారని వాపోయారు. ముఖ్యమంత్రి జగన్ రానున్న ఎన్నికలలో చంద్రబాబు నాయుడు పై గెలుపొందలేకే కక్ష పూరితమైన అరెస్టులు చేస్తున్నారని దీనిని ప్రజలకు గమనిస్తున్నారని. రానున్న ఎన్నికలలో ప్రజలే ముఖ్యమంత్రి జగన్ కు తగిన గుణపాఠం చెప్తారని అన్నారు. రానున్నది తెలుగుదేశం జనసేన ఉమ్మడి ప్రభుత్వమని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నరసాపురం నియోజకవర్గ ఇన్చార్జ్ పొత్తూరి రామరాజు.డా.శిరిగినీడి రాజ్య లక్ష్మి మరియు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**- మైనింగ్ జోన్ బాధితులకు నష్టపరిహారం అందజేత**
**- ఇచ్చిన హామీకి కట్టుబడి ఉన్నాం, చేసి చూపించాం**
**- ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి**





అబ్దుల్లాపూర్ మెట్ - ప్రభాత సూర్యుడు : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి రైతుల సంక్షేమమే ప్రధాన ధ్యేయంగా ముఖ్యమంత్రి కేసీఆర్ పాలన కొనసాగుతుందని ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి అన్నారు. అబ్దుల్లాపూర్ మెట్ మండలం బండ రావిరాల, చిన్న రావిరాల గ్రామ రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబర్ 268 లో మైనింగ్ జోన్లో భూములు కోల్పోయిన రైతులకు బుధవారం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి నష్టపరిహారాన్ని అందజేశారు. భూములు కోల్పోయిన రైతులకు అండగా ఉంటామని ఇచ్చిన హామీ మేరకు అర్హులైన 50 మంది మైనింగ్ జోన్ బాధితులకు 9.9 కోట్ల విలువచేసే చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. నష్టపోయిన రైతులకు అండగా ఉంటామని చెప్పిన మాటపై కట్టుబడి ఉన్నామని, ఆ మేరకు చేసి చూపించామని అన్నారు. గత ప్రభుత్వాల అరాచక పాలన వల్ల భూములు కోల్పోవాల్సి వచ్చిందని, తెలంగాణ ఏర్పడ్డాక నష్టపోయిన రైతులకే కాకుండా, సాగు, కౌలు రైతులకు కూడా అండగా నిలబడిందని పేర్కొన్నారు. మిగిలిన 159 మంది రైతులకు సర్వే నెంబర్ 293/1లో ఇంటి స్థలాలను కేటాయిస్తున్నామని తెలిపారు. అనంతరం గ్రామంలోని వివిధ వృత్తి పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బుర్ర రేఖా మహేందర్ గౌడ్, జడ్పిటిసి బింగి దేవదాస్ గౌడ్, సర్పంచులు కవాడి శ్రీనివాస్ రెడ్డి, సురకంటి వనజ శ్రీనివాస రెడ్డి, ఎంపీటీసీ దంతూరి అనిత మహేందర్ గౌడ్, రాష్ట్ర నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ రెడ్డి, మండల తహసీల్దార్ రవీందర్ దత్తు, ఇతర అధికారులు, ప్రజా ప్రతినిధులు నాయకులు పాల్గొన్నారు.

# సిర్పూర్ కాగజ్ నగర్ నుంచి ఆర్ఎస్

హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు :

తెలంగాణలో ఎన్నికల సమరం మొదలైంది. ఎన్నికలకు రెండు నెలలు మాత్రమే సమయం ఉండటం, త్వరలోనే షెడ్యూల్ కూడా వచ్చే అవకాశం ఉండటంతో పార్టీలన్నీ దూకుడు పెంచాయి. అభ్యర్థులను ఖరారు చేసే ప్రక్రియను వేగవంతం చేసుకోవడంతో పాటు ప్రచారాన్ని పార్టీలన్నీ మొదలు పెట్టాయి. పార్టీల ముఖ్య నేతలందరూ వరుస పర్యటలతో ప్రజల్లోకి వెళుతూ వచ్చే ఎన్నికల్లో తమ పార్టీని గెలిపించాలని కోరుతున్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీతో పాటు బీఎస్పీ కూడా ఈ సారి తెలంగాణ ఎన్నికల్లో తమ సత్తాను చాటాలని చూస్తోంది. వచ్చే ఎన్నికల్లో 119 నియో జకవర్గాల్లో పోటీలోకి దిగేందుకు సిద్ధమవుతోంది. అందులో భాగంగా మంగళవారం బీఎస్పీ తొలి జాబితాను విడుదల చేసింది. తెలంగాణ బీఎస్పీ అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ 20 మంది అభ్యర్థులతో కూడిన ఫస్ట్ లిస్ట్‌ను రిలీజ్ చేశారు. ఈ లిస్ట్ చూస్తే.. వచ్చే ఎన్నికల్లో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సిర్పూర్ నియోజకవర్గం నుంచి పోటీ చేయనున్నారు. సిర్పూర్ నుంచి తాను పోటీ చేస్తానని ఎప్పటినుంచో ప్రవీణ్ కుమార్ చెబుతూ వస్తున్నారు. ఆయన చెప్పినట్లుగానే ఆ సెగ్మెంట్ నుంచి పోటీ చేయనున్నారు. తొలి జాబితాలో నాగర్ కర్నూల్ నుంచి కొత్తపల్లి కుమార్, అందోల్ నుంచి ముప్పారపు ప్రకాష్, కోదాడ నుంచి పిల్లిట్ల శ్రీనివాస్, వనపర్తి నుంచి నాగమోని చెన్న రాముడు, నకిరేకల్ నుంచి మేడి ప్రియదర్శిని, ధర్మపురి నుంచి నక్క విజయ్ కుమార్, వైరా నుంచి బానోత్ రాంబాబు నాయక్, మానకొండూరు నుంచి నిషాని రామంచందర్, జహీరాబాద్ నుంచి జంగం గోపీ, పాలేరు నుంచి అల్లిక వెంకటేశ్వర్ రావు, చొప్పదండి నుంచి కొంకటి శేఖర్, పెద్దపల్లి నుంచి దాసరి ఉష, దేవరకొండ నుంచి ముడావత్ వెంకటేష్ చౌహాన్‌లకు సీటు దక్కిందిఅటు కొత్తగూడెం నుంచి ఎర్ర కామేష్, సూర్యాపేట నుంచి వట్టే జానయ్య యాదవ్, ఖానాపూర్ నుంచి బాన్సీలాల్ రాథోడ్, అందోల్ నుంచి ముప్పారపు ప్రకాష్, వికారాబాద్ నుంచి గోర్లకాడి క్రాంతి కుమార్, జుక్కల్ నంచి మాధవరావులకు తొలి జాబితాలో అవకాశం దక్కింది. తెలంగాణ బీఎస్పీ సీఎం అభ్యర్థిగా ఇప్పటికే ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పేరును బీఎస్పీ అధినేత మాయావతి ప్రకటించారు. ఐపీఎస్‌కు స్వచ్ఛంధ పదవి విరమణ చెసిన ఆర్ఎస్పీ.. ఆ తర్వాత బీఎస్పీలో చేరారు. ఆయనను తెలంగాణ బీఎస్పీ అధ్యక్షుడిగా మాయావతి నియమించారు. గత రెండేళ్లుగా ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తెలంగాణలోని అన్ని జిల్లాల్లో పర్యటిస్తున్నారు. ప్రజల సమస్యలను తెలుసుకుని వారికి భరోసా కల్పిస్తున్నారు. అలాగే కేసీఆర్ తీసుకుంటున్న ప్రజా వ్యతిరేక నిర్ణయాలను తప్పుబడుతూ వస్తున్నారు. కేసీఆర్‌పై ఆయన చేసే తీవ్ర విమర్శలు రాజకీయ వర్గాల్లో హీట్ పుట్టిస్తూ ఉంటాయి. ఇప్పుడు ఎన్నికల సమయంలో విమర్శల వేడిని మరింత పెంచుతున్నారు. అలాగే సోషల్ మీడియాలో బాగా యాక్టివ్‌గా ఉండే ఆర్ఎస్పీ.. ప్రజా సమస్యలపై ట్వీట్లు పెడుతూ ఉంటారు. అలాగే బీఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలను సోషల్ మీడియా వేదికగా ఎండగడుతూ ఉంటారు. అలాగే రాష్ట్రంలో బీఎస్పీని సమర్థవంతంగా నడిపిస్తున్నారు.

## జనసేన లెక్కేంటీ...

హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు :

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీకి డిసైడైంది జనసేన. 32 నియోజకవర్గాల్లో బరిలో ఉంటామని ప్రకటించింది. అయితే ఇక్కడే రకరకాల డౌటనుమానాలు వస్తున్నాయి రాజకీయ పరిశీలకులకు. ఎన్నికలకు ఇక ఎంతో సమయం లేదు. మిగతా పార్టీలన్నీ ముమ్మర కసరత్తులో ఉన్నాయి. కానీ.. ఆ దిశలో ఇప్పటిదాకా జనసేన పరంగా పెద్దగా చేసిందేం లేదు. ఒకవేళ 32 సీట్లే కదా అని అనుకున్నా.. జనసేనకు ఆ స్థాయిలో చేయగల యంత్రాంగం ఉందా అన్నది క్వశ్చన్ మార్క్. ఏపీలో ఓకేగానీ.. తెలంగాణలో గ్లాస్ పార్టీకి ఉన్న బలం, బలగం ఎంత? ఆ బలగంతో ఇంత తక్కువ టైంలో ఎలా నెగ్గుకు వస్తుందన్న సందేహాలు పెరుగుతున్నాయి. అదే సమయంలో ఏపీలో టిడిపితో పొత్తు కన్ఫామ్ అయింది. మరి ఆ పొత్తు తెలంగాణలో కూడా ఉంటుందా? లేదా? అన్న విషయంలో క్లారిటీ లేదు. ఆ దిశగా అధికారిక ప్రకటనా వెలువడలేదు. ఈ పరిస్థితుల్లో టీఎస్ పొత్తు సంగతేంటి? జనసేన ముందే ప్రకటించిన 32 స్థానాల్లో టిడిపి పోటీచేయదా? అన్న ప్రశ్నలకు సమాధానం లేదు. తాము మొత్తం 119 సీట్లలో పోటీ చేస్తామని తెలంగాణ టీడీపీ అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ గతంలోనే ప్రకటించారు.అందులో టీడీపీ ఇప్పటికీ బలంగా ఉందని చెప్పుకుంటున్న జీహెచ్ఎంసీ, ఉమ్మడి రంగారెడ్డి, నిజామాబాద్, ఖమ్మం లాంటి జిల్లాలు ఉన్నాయి. జనసేన పోటీ చేయాలనుకుంటున్న సీట్లు కూడా ఈ పరిధిలోనే ఉన్నాయి. అంటే.. జనసేన కోసం తమకు బలం ఉందనుకుంటున్న సీట్లను టీడీపీ త్యాగం చేస్తుందా? లేక పొత్తు ఏపీ వరకే.. ఇక్కడ ఎవరి దారి వారిదే అంటారా? లాంటి సవాలక్ష సందేహాలు వస్తున్నాయి. కానీ, వాటికి క్లారిటీ ఇచ్చే నాయకుడు మాత్రం కనిపించడం లేదు. గతంలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలు జరిగినప్పుడు మాజీ ప్రధాని పీవీ నరసింహారావు కూతురు వాణీదేవి బీఆర్ఎస్ తరపున పోటీ చేయగా.. ఆమెకు బహిరంగంగానే మద్దతు ప్రకటించింది జనసేన. హైదరాబాద్‌లో కూడా జనసేన, పవన్‌కళ్యాణ్ ఫ్యాన్స్ బాగానే ఉన్నారు. యూత్‌లో మంచి ఫాలోయింగ్ ఉన్న పవన్ వైపు యూత్ ఓటర్లు మొగ్గు చూపితే బిఆర్ఎస్ కు నష్టం జరుగుతుందా? అన్న అనుమానాలు సైతం ఉన్నాయి.దీనికితోడు ఇటీవల చంద్రబాబు అరెస్ట్ పై కేటీఆర్ చేసిన కామెంట్స్ నష్టం కలిగించేలా ఉన్నాయని బీఆర్ఎస్ నేతలే అంటున్నారు. ఈ పరిస్థితుల్లో ఓట్లు చీలితే నష్టం ఎవరికన్న లెక్కలు కడుతున్నారు రాజకీయ పరిశీలకులు. ఈ పరిస్థితుల్లో?32 నియోజకవర్గాల్లో పోటీకి పవన్ గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం వెనుక వ్యూహం ఏంటన్న చర్చ గట్టిగానే జరుగుతోంది. యూత్ పరంగా చూసుకుంటే బీఆర్ఎస్‌కు నష్టమన్న వాదన ఓవైపు ఉంటే? మరోవైపు ప్రభుత్వ వ్యతిరేకత ఓటు చీలితే అంతిమంగా బీఆర్ఎస్‌కే లాభమన్న చర్చ నడుస్తోంది. ఈ చర్చను నమ్మేవారికి మాత్రం?. పవన్ పరోక్షంగా బీఆర్ఎస్‌కు లబ్ది చేకూరుస్తున్నారా? ఆ పార్టీతో లోపాయికారి ఒప్పందం ఉందా అన్న అనుమానాలు వస్తున్నాయట. ఇలా ఎవరి లెక్కలు వారు వేసుకుంటుండగా? మొత్తంగా చూసుకుంటే? జనసేన పోటీ తెలంగాణలో పార్టీల విజయావకాశాలను దెబ్బతీసే ప్రమాదం ఉందన్నది మాత్రం అందరి నుంచి వినిపిస్తున్న మాట.

## విజయా డైరీ విస్తరణ అడుగులు

హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు :

రాష్ట్ర ప్రభుత్వ పాడి పరిశ్రమ అభివృద్ధి సమాఖ్య( విజయ డెయిరీ) విస్తరణకు సన్నాహాలు జరుగుతున్నాయి. ఇందులో భాగంగా కొన్నేళ్లుగా డైరీ కార్యకలాపాలు పెద్ద ఎత్తున హైదరాబాద్ కేంద్రంగానే కొనసాగుతున్నాయి. పాల సేకరణ తర్వాత హైదరాబాద్ కు రవాణా చేయడం, ఉత్పత్తుల తయారీ అనంతరం తిరిగి జిల్లాలకు పంపడం చేస్తున్నారు. దీంతో రవాణా, ఇతర సమస్యలను ఎదురవు తున్నాయి. ఈ క్రమంలో డైరీ కార్యకలాపాలను 6 జోన్లుగా విభజించి వికేంద్రీకరణ విధానంలో సాగాలని భావిస్తుంది. తద్వారా పాల సేకరణ నుంచి ఉత్పత్తుల తయారీ వరకు డైరీ సామర్థ్యాన్ని మరింత పెంచాలని లక్ష్యంగా పెట్టుకుంది. తెలంగాణ ఆవిర్భావ సమయంలో 64 ఉన్న విజయ డైరీ దుకాణాలు ఇప్పుడు 650 కి పెరిగాయి. వీటిని మరింతగా 1000కి పెంచాలని భావిస్తుంది.విజయ డైరీ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని పశుసంవర్ధక శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. ఇటీవల మంత్రి సంబంధిత శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించి విస్తరణ ప్రతిపాదనలపై చర్చించారు. నల్గొండ, వరంగల్, ఖమ్మం, మహబూబ్ నగర్, మెదక్, నిజామాబాద్ లుల్లో కొత్త జోన్లు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఈ కాలంలోనే విస్తరణ ప్రతిపాదనలను సైతం సిద్ధం చేశారు. విజయ డైరీ కోసం రాష్ట్రవ్యాప్తంగా పాల సహకార సంఘాల ద్వారా 4.5 లక్షల లీటర్ల ను సేకరిస్తుంది. పాలతో పాటు పాల ఆధారిత వివిధ ఉత్పత్తులను తయారుచేసి సొంత దుకాణాల ద్వారా విక్రయిస్తుంది. కొత్తగా విజయ ఐస్ క్రీమ్ తయారీ కి సిద్ధమవుతోంది.దేశంలో వ్యవసాయం తర్వాత వాడు పరిశ్రమరంగంపై అత్యధిక కుటుంబాలు జీవనోపాదం పొందుతున్నాయని మంత్రి తలసాని వెల్లడించారు. ఐసిడిఎస్ ఆధ్వర్యంలో నడుస్తున్న 35, 500 అంగన్వాడీ కేంద్రాలకు విజయ డైరీ ఆధ్వర్యంలో పాల సరఫరాకు సంబంధించి మహిళ, సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి కలిసి విధి విధానాలపై ఇటీవల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ రంగంలోని విజయ తెలంగాణ డైరీ కార్పొరేట్ డైరీలకు దీటుగా మార్కెటింగ్ వ్యూహాలను అమలు చేయడం ద్వారా ఉత్పత్తులను ప్రజలకు అందుబాటులో ఉంచే విధంగా అన్ని చర్యలు చేపడుతున్నట్లు మంత్రి తలసాని తెలిపారు.

విజయ డైరీ ద్వారా వివిధ ప్రభుత్వ సంస్థలకు పాల సరఫరా చేయడమే కాకుండా ఐసిడిఎస్ సెంటర్లకు కావాల్సిన 20 లక్షల లీటర్ల పాలను సరఫరా చేయడానికి అవసరమైన కార్యచరణ రూపొందించాలని ఈ సందర్భంగా మంత్రి అధికారులకు ఆదేశించారు. ప్రస్తుతం ఐసిడిఎస్ కేంద్రాలకు అవసరమైన పాలలో 5.5 లక్షల లీటర్ల పాలను విజయ డైరీ సరఫరా చేస్తుందని, అవసరమైన సిబ్బందిని నియమించేందుకు, పాల సేకరణకు కావలసిన సామర్థ్యాన్ని విజయ డైరీ సమకూర్చుకుంటుందని మంత్రి తెలిపారు.

Printed, Published and Owned by CHERUKU UPENDAR, Printed at Akshaya Printers, H/No: 7-83/2, HANUMAN NAGAR COLONY, KUNTLOOR, ABDULLAPURMET MANDAL, HAYATH NAGAR, PIN:501505, RANGAREDDY DISTRICT/ HYDERBAD CITY, TELANAGANA, EDITOR CHERUKU UPENDAR, PUBLICATION at HAMSA PUBLICATIONS, H/No: 7-83/2, HANUMAN NAGAR COLONY, KUNTLOOR, ABDULLAPURMET MANDAL, HAYATH NAGAR, PIN:501505, RANGAREDDY DISTRICT/ HYDERBAD CITY, TELANAGANA, E-mail: upendrabbk@gmail.com, RNI:TELTEL12215